
ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఓటు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ

ఖైరతాబాద్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఓటరు దినోత్సవం సందర్భంగా విధిగా ఓటు హక్కును వినియోగించుకుంటామని జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. గురువారం ఖైరతాబాద్ సెంట్రల్‌జోన్ కార్యాలయంలో సర్కిల్ 18 ఉప కమిషనర్ ప్రశాంతి అందరితో ఓటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ నందూరి ప్రభాకరంను ఉప కమిషనర్ ప్రశాంతి సత్కరించారు. ఎన్నికల విధుల్లో కష్టపడి పనిచేసిన బీఎల్‌వోలు అన్నపూర్ణ, రాజేష్‌ను కూడా సత్కరించారు. ఇందులో సర్కిల్ ఏఎంసీలు కైలాష్, సాయి శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నమో నవయువ ఓటర్ల సమ్మేళనం

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాలలో నవయువ ఓటర్ల సమ్మేళనం జరిగింది. బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ యువ ఓటర్లకు ఓటు ఆవశ్యకతను తెలిపే సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు నమోదు చేసుకోని వారు తప్పకుండా ఎన్‌రోల్ చేసుకోవాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి విద్యార్థులతో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో బీజేపీ నాయకులు సాయి సంతోష్, చక్రి, ప్రేంరాజ్, వెంకటరెడ్డి, మేచినేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బోరబండ డివిజన్‌లో..

బోరబండ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్స్ డేని పురస్కరించుకొని బోరబండ డివిజన్‌లోని పలు బస్తీల్లో అంగన్‌వాడీ టీచర్‌లు 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను కొత్త ఓటర్‌లగా నమోదు చేశారు. సైట్-1లో జరిగిన నమోదు కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లోహికుమారి పాల్గొన్నారు. కార్యక్రమంలో టీచర్ స్వప్నతో పాటు పలువురు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

రేపు ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్

- హైటెక్స్‌లో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 31వ ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్- 2024 ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) ప్రకటించింది. హైదరాబాద్ వేదికగా జరిగే కన్వెన్షన్ ఈ నెల 29 వరకు జరుగుతుందని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) జాతీయ అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, బీఏఐ మాజీ జాతీయ అధ్యక్షుడు బొల్లినేని శీనయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కె.దేవేందర్ రెడ్డి తెలిపారు. హైటెక్స్‌లోని న్యాక్ క్యాంపస్‌లో బీఏఐ, ఏబీసీ నిర్వాహకులు ఆల్ ఇండియా బిల్డర్స్ కన్వెన్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని, గౌరవ అతిథులుగా మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు 800 వందల మందికిపైగా ప్రతినిధులు హాజరవ్వనుండగా, ఈ సదస్సులో నిర్మాణ రంగంలో అధునాతన టెక్నాలజీ వంటి పలు అంశాలపై సెమినార్లు, టెక్నికల్ సెషన్స్ ఉంటాయని తెలిపారు. ఎగ్జిబిషన్, వర్క్‌షాప్స్, అధునాతన నిర్మాణ పరికరాలను, నిర్మాణ మెటీరియల్ వంటి విషయాలపై చర్చలుంటాయని వివరించారు. సమావేశంలో సదస్సు కార్యదర్శి సచ్చిదానంద రెడ్డి, బీఏఐ మెంబర్స్ కమిటీ చైర్మన్ డి.వి.ఎస్ రెడ్డి, హైదరాబాద్ సెంటర్ చైర్మన్ భూపేందర్ సింగ్, కన్వెన్షన్ వైస్ చైర్మన్ బల్మూరి సుగుణాకర్ రావు, కన్వెన్షన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ సంకినేని కృష్ణారావు, కోశాధికారి నరేందర్ రెడ్డి, కన్వెన్షన్ జాయింట్ సెక్రటరీ వి.సుధాకర్‌లతోపాటు మెమెంటోస్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, ఫుడ్ కమిటీ వి.భాస్కర్ రెడ్డి, రిజిస్ట్రేషన్ కమిటీ జి.సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'భారత్‌ను ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న ప్రధాని'

ఎర్రగడ్డ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే భారత్‌ను ఉన్నత స్థానంలో నిలపడానికి ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ అన్నారు. గురువారం ఎర్రగడ్డలోని గోకుల్ థియేటర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ సందేశాన్ని బీజేపీ నాయకులు విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నమో యాప్ ద్వారా వారి ఆలోచనలను నమోదు చేయాలన్నారు. మొత్తం 150 కేంద్రాల్లో ఎల్‌ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి లంకాల దీపక్ రెడ్డి, నాయకులు దర్శనం నాగేశ్వరరావు, కుంబాల గంగరాజు, శ్రీనివాస్, శివ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేస్తున్న కన్జ్యూమర్ రైట్స్‌ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి

- బంజారాహిల్స్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి)


ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఖైరతాబాద్‌లోని కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్తున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి

- ఖైరతాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి)


ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి తరలి వెళ్తున్న ఎర్రగడ్డ నాయకులు దూడల రవి గౌడ్, మొహమ్మద్ మోసిన్ ఖురేషి, పేగడ ఆకాష్, మెహతాబ్, రమేష్ నాయక్, జావిద్, సత్యనారాయణ తదితరులు


ఆయుర్వేద కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా నృత్యం చేస్తున్న విద్యార్థినులు

- ఎర్రగడ్డ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి)

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్‌పేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఇటీవల పలవురు వ్యాపారులు తలసానిని కలిసి తమ సమస్యను వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించి శ్రీనివాస్ యాదవ్ గురువారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం నుంచి గురుద్వారా వరకు కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా వ్యాపారులు, పోలీసు అధికారులకు తలసాని పలు సూచనలు చేశారు. షాపుల ముందు మార్జిన్ ఏర్పాటు చేసి అందులో మాత్రమే ద్విచక్ర వాహనాలు నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర వాహనాలను గురుద్వారా వద్ద ఉన్న నాలాపై ఉన్న స్థలంలో నిలుపుకునే విధంగా ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వ్యాపారాలు చేసుకునే విధంగా తోపుడుబండ్ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని ట్రాఫిక్ పోలీసులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, అమీర్‌పేట మార్చెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్మిత్ సింగ్, అశోక్ పురోహిత్, ఉత్తమ్ కుమార్, గులాబ్ సింగ్ రాజ్ పురోహిత్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని

అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ఖైరతాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ-2024ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నెట్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజనీర్లు ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. అర్హత ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లకు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఏటీపీఎస్ 7వ దశ ప్లాంట్ ఉద్యోగులు 50 సంవత్సరాలుగా నివాసయోగ్యత లేని క్వార్టర్లలో ఉంటున్నారని, వారికి కొత్త క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇందులో సంస్థ ప్రధాన కార్యదర్శి బట్టు హరీష్, ట్రాన్స్‌కో అధ్యక్షులు యాదగిరి, జెన్కో అధ్యక్షుడు నరోత్తంకుమార్, వెంకన్న, మహిళా ప్రతినిధి ప్రియాంక, తదితరులు ఉన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలి

ఖైరతాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లో పదోన్నతుల విషయంపై ప్రభుత్వం సమీక్షించాలని బీసీ ఉద్యోగుల మహాసభ డిమాండ్ చేసింది. గురువారం తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి అధ్యక్షతన 18వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం-2024 డైరీ, క్యాలెండర్లను బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్నగౌడ్, రాష్ట్ర నాయకులు నీలారపు రాజేందర్, ఎన్.సదానందం, ఎం.విజయకుమార్, కొమురవెల్లి రవీందర్, పి.యాదగిరి, డాక్టర్ చంద్రుడు, ఎం.అశోక్‌కుమార్, జి.బ్రహ్మేంద్రరావు, టి.నరేందర్, మారం శ్రీనివాస్, రంగు సత్యనారాయణ, పి.అశోక్ వెంకటేష్, కిషోర్, సామల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, బీసీ విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు

పిల్లల్లో రోగ నిరోధక శక్తికి 'స్వర్ణ ప్రాశనం'

ఎర్రగడ్డ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పిల్లల్లో ఇమ్యూనిటీ శక్తి పెరగడానికి ఆయుర్వేద వైద్య విధానంలో శాస్త్రీయంగా చెప్పబడ్డ స్వర్ణ ప్రాశనం ఎంతో మెరుగైనదని ఆయుర్వేద ఆస్పత్రి చిన్న పిల్లల విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ యశోద పెనుబాల అన్నారు. గురువారం ఆయుర్వేద ఆస్పత్రిలో పిల్లలకు స్వర్ణ ప్రాశనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణంతో తయారు చేసిన ఔషధాన్ని చుక్కల రూపంలో నోటి ద్వారా పిల్లలకు అందజేస్తామన్నారు. ఈ చికిత్స పద్ధతిని ప్రతి నెలా పుష్యమి నక్షత్రం రోజున మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు. పుట్టిన పుటి నుంచి 16 సంవత్సరాల వరకు ఈ వైద్య విధానాన్ని ఉపయోగించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్ర రెడ్డి, వైద్యులు సుజాత, అఖిల్ పాల్గొన్నారు.


చిన్నారులకు స్వర్ణ ప్రాశనం చేస్తున్న డాక్టర్ యశోద పెనుబాల

రవాణాశాఖ కమిషనరేట్‌ను సందర్శించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లోని రవాణాశాఖ ప్రధాన కార్యాలయాన్ని ఆ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న కార్యకలాపాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన పొన్నంకు రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం తన చాంబర్‌కు తీసుకువెళ్లి రవాణా శాఖ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ జాయింట్ కమిషనర్‌లు పాండురంగనాయక్, మమతాప్రసాద్, హైదరాబాద్ జిల్లా జేటీసీ రమేశ్‌లతో మంత్రి సమావేశమయ్యారు. శాఖలోని వివిధ విభాగాల్లో పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా రవాణా సేవలపై ఆరా తీశారు. రవాణా కార్యాలయాలకు వచ్చే వినియోగదారులకు అందుతున్న సేవల వివరాలను అధికారులు మంత్రికి వివరించారు.

'కులగణన చేసి.. బీసీ రిజర్వేషన్లను పెంచాలి'

పంజాగుట్ట, జనవరి 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టి.. జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాతెలంగాణ ప్రతినిధులు ప్రొఫెసర్ మురళీమనోహర్, ప్రొ. తిరుమలి, ప్రొ. సిహెంద్రి, దేవుళ్ల సమ్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సచివాలయంలో మంత్రి అనసూయ(సీతక్క), బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి.వెంకటేశంను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టాలని, పంచాయతీరాజ్ వ్యవస్థలో గత ప్రభుత్వం బీసీలకు తగ్గించిన రిజర్వేషన్లు సవరించి 42శాతం పెంచిన తరువాతనే ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

'మెగా డీఎస్సీ నిర్వహించాలి'

ఖైరతాబాద్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): టెట్ పరీక్ష కోసం దాదాపు 1.50 లక్షల మంది ఎదురుచూస్తున్నందున మొదట టెట్ నిర్వహించి, ఫలితాలు వచ్చిన అనంతరం 24 వేల ఖాళీ టీచర్‌పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటించాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ కోరారు. గురువారం సైఫాబాద్‌లోని కార్యాలయంలో విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనను ఆయన ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ నిర్వాహణకు సన్నాహాలు చేస్తుండడం హర్షించదగ్గ పరిణామమని అనారు. ఖాళీల విషయమై కేవలం అధికారులే కాక ఉద్యమకారులు, నిరుద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తే ఫలితముంటుందని అన్నారు.

వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించొద్దు

- విద్యార్థుల నిరసనలకు ఏబీవీపీ, బీజేపీ మద్దతు

రాజేంద్రనగర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వర్సిటీ భూములను హైకోర్టు భవనాల ఏర్పాటుకు కేటాయించొద్దంటూ కొద్ది రోజులుగా విద్యార్థులు చేస్తున్న నిరసనలకు ఏబీవీపీ నగర కమిటీ మద్దతు ప్రకటించింది. గురువారం వందమంది ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ తదితరులు రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీకి వెళ్లి సంఘీభావం తెలిపారు. బుధవారం విద్యార్థులకు మద్దతు తెలపడానికి వచ్చిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వనం ఝాన్సీపై మహిళా కానిస్టేబుళ్ల దురుసు ప్రవర్తనను వారు ఖండించారు. వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 55ను వెనక్కు తీసుకోకపోతే ప్రగతి భవన్‌ను బద్దలు కొడతామని, సీఎం రేవంత్‌రెడ్డిని రాష్ట్రంలో ఎక్కడా తిరగనీయమని వారు హెచ్చరించారు. వర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వడంపై ప్రధాన మంత్రి దృష్టికి తీసుకువెళతానని నేషనల్ హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

జెండా స్తంభం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రభస

యూసుఫ్‌గూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో రహ్మత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్‌లోని జెండా స్తంభం విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య రభస నెలకొంది. వివరాల్లోకి వెళితే.. ఎస్పీఆర్‌హిల్స్‌లో దళిత్ భవన్ సమీపంలో గతంలో జెండా స్తంభం ఏర్పాటు చేసి గులాబీ రంగు వేశారు. అయితే, ఆ జెండా స్తంభానికి మంగళవారం రాత్రి మూడు రంగులు వేశారు. దీంతో ఈ విషయమై బోరబండ పోలీసులకు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం ఆ జెండా స్తంభాన్ని బీఆర్ఎస్ నాయకులు పోలీసుల సహకారంతో తొలగించారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరు వర్గాల మధ్య సమస్య తీవ్రమవుతుందని గ్రహించిన పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి సర్దిచెప్పారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మళ్లీ జెండా స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

అపరిశుభ్రంగా ఉందని హోటల్‌కు నోటీసులు

యూసుఫ్‌గూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ చౌరస్తాలోని అమర్ పాయింట్ హోటల్‌లో పరిశుభ్రత పాటించటంలేదని ఫిర్యాదులు అందుకున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి నోటీసులు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారి రాకేష్ హోటల్‌ను సందర్శించి తనిఖీ చేశారు. పరిశుభ్రత లేదని, నాణ్యత పాటించడం లేదని హోటల్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసిన తరువాతే హోటల్‌ను నిర్వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

యువతి అదృశ్యం

యూసుఫ్‌గూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): యువతి అదృశ్యమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు ప్రాంతానికి చెందిన దంపతులు కన్నేళ్లుగా జవహర్‌నగర్ సాయిబాబా ఆలయం సమీపంలో నివాసం ఉంటున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు. తల్లి, పెద్దకుమార్తె మధురానగర్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నెల 24న ఉదయం 10.30గంటలకు తల్లి, పెద్ద కుమార్తె విధులకు వెళ్లారు. మధ్యాహ్నం కుమార్తె కనిపించలేదు. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవటంతో ఆమె కుటుంబ సభ్యులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.


దగ్ధమవుతున్న కారు

నడుస్తున్న కారులో మంటలు

ఖైరతాబాద్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): తెలుగుతల్లి ఫ్లైఓవర్ పక్కనుంచి వెళ్తున్న కారులో అకస్మాత్తుగా మంటలు రావడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సచివాలయ ఉద్యోగి రవీందర్ గురువారం విధులు ముగించుకొని తన స్విఫ్ట్ కారు (ఏపీ 02 ఈడీ 0163)లో మరో వ్యక్తితో కలిసి తెలుగుతల్లి ఫ్లైఓవర్ పక్కనుంచి వెళ్తుండగా అకస్మాత్తుగా కారు ముందు భాగం నుంచి పొగలు వచ్చాయి. కారును రోడ్డుపైనే ఆపి అందులో ఉన్న ఇద్దరు కిందకు దిగారు. సచివాలయంలోని అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చినా, అప్పటికే కారులోని చాలా భాగం కాలిపోయింది. కారులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వచ్చి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.


కార్యకర్తల సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

27న జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

బంజారాహిల్స్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం యూసుఫ్‌గూడ మహమూద్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. జూబ్లీహిల్స్ క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్‌లకు చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ కార్యవర్గం, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలి అనే అంశంపై కేసీఆర్ దిశ నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వివిధ డివిజన్‌ల అధ్యక్షులు పాల్గొన్నారు.

రిహాబిలిటేషన్ కౌన్సిల్ సభ్యుడిగా రెయిన్‌బో ఆస్పత్రి డాక్టర్ లోకేష్ లింగప్ప



హైదరాబాద్ సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సామాజిక న్యాయ సాధికార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమం కోసం 28 మందిని రిహాబిలిటేషన్ కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేశారు. నగరంలోని రెయిన్‌బో చిల్డ్రన్ ఆస్పత్రిలో చైల్డ్ అండ్ అడోలెసెంట్ న్యూరాలజిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ లోకేష్ లింగప్పకు రిహాబిలిటేషన్ కౌన్సిల్ సభ్యుడిగా చోటు దక్కింది. ఆయన రెండేళ్లపాటు కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. ఇంటర్నేషనల్ చైల్డ్ న్యూరాలజీ అసోసియేషన్, ఇండియాన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ, ఇండియన్ అకాడమీ పీడియాట్రిక్, పీడియాట్రిక్ ఎపిలెప్సీ సొసైటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఆయన కీలకంగా వ్యవహరిస్తు

నకిలీ వైద్యుడిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): నకిలీ వైద్యుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వెంకటగిరిలో మహేష్ అనే వ్యక్తి ఫస్ట్ ఎయిడ్ సురక్షిత క్లినిక్ ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందిస్తున్నాడు. ఇందుకోసం కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి సర్టిఫికెట్ కూడా తీసుకున్నాడు. క్లినిక్‌కు వస్తున్న రోగులకు తనకు ఎటువంటి అర్హత లేకున్నా అల్లోపతి మందులు రాసి ఇస్తున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ డ్రగ్ కంట్రోల్ బోర్డు రిజిస్ట్రార్ సీహెచ్ హనుమంతరావు విచారణ జరపగా నిజమని తేలింది. ఆయన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు మహేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు.


VIJETHA
Fresh Healthy Living
GRAND OPENING
IN VIKRAMPURI
Beside Starbucks, Vikrampuri, Secunderabad - 500018
Friday 26th January 2024 10:17 AM
New Store, New Range, New Deals!
PARADE OF SAVINGS
SHOP FOR ₹999/- & Above Get
VIJETHA SUGAR 1KG WORTH ₹52/-
FREE
OFFER VALID FROM 26th TO 31st JANUARY 2024 @ VIKRAMPURI STORE ONLY.
SWEET CORN
PER PC Vijetha Price ₹9.90
CABBAGE
PER KG Vijetha Price ₹15
TOMATO LOCAL
PER KG Vijetha Price ₹15.90
CAULI FLOWER
PER PC Vijetha Price ₹16
ONION RED / POTATO
PER KG Vijetha Price ₹19.90
CARROT
PER KG Vijetha Price ₹29
CARROT RED (GAJAR)
PER KG Vijetha Price ₹36
KIRAN MELON
PER KG Vijetha Price ₹19
GRAPES GREEN PUNET
PER PUNET Vijetha Price ₹39
ORANGE KINNOW
PER KG Vijetha Price ₹45
POMEGRANATE
PER KG Vijetha Price ₹149
APPLE ROYAL GALA PREMIUM
PER KG Vijetha Price ₹199
TOORDAL PREMIUM 1KG
Vijetha Price ₹168 ONLY
URAD ROUND PREMIUM 1KG
Vijetha Price ₹148 ONLY
GROUNDNUT PREMIUM 1KG
Vijetha Price ₹168 ONLY
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH
MRP ₹ 145 Vijetha Price ₹109 ONLY
FREEDOM SUNFLOWER OIL 1LTR POUCH
MRP ₹ 139 Vijetha Price ₹117 ONLY
HERITAGE GHEE COW SPOUT POUCH 1LT
MRP ₹ 745 Vijetha Price ₹569 ONLY
GOLD DROP SUNFLOWER OIL 5LT JAR
MRP ₹ 723 Vijetha Price ₹569 ONLY
ORIGINAL KIMIA DATES 400G BOX
MRP ₹ 310 Vijetha Offer BUY 1 GET 1 FREE
TAJ MAHAL TEA POWDER 500G / RED LABEL NATURAL TEA PWD 500G
MRP ₹ 450/335 Vijetha Offer ₹50 OFF ON MRP
JERSEY CURD POUCH 500G / SIDS FARM CURD NATURAL 450ML POUCH
MRP ₹ 48/55 Vijetha Offer BUY 1 GET 1 FREE
EPIGAMIA GREEK YOGURT 85G (BLUEBERRY/STRAWBERRY/MANGO/NATURAL)
MRP ₹ 60 Vijetha Offer BUY 1 GET 1 FREE
TSF BREAD BROWN / MILK 450G / PAV BUN 200G / CAKE 200G MUFFINS 160G (SELECTED RANGE)
Vijetha Offer BUY 1 GET 1 FREE
*T&C Apply.
OFFERS VALID FROM 26th TO 28th JANUARY 2024 @ VIKRAMPURI STORE ONLY.
Download the App & get groceries delivered in 60 mins
SINCE 1999 In Customer Service
Vijetha Supermarkets Pvt. Ltd.
Hyderabad • Visakhapatnam • Guntur • Vijayawada • Kakinada • Rajamahendravaram
Address: HO. 5-4/6, Balaji Towers, Chandanagar, Hyderabad - 500050
vijethasupermarkets VijethaSuperMarketsPvtLtd
*Note: All VISA Master Cards, sodexo Cards & Paytm Accepted
Customer Care: 040 - 2303 4165/4185 (10 AM - 5 PM) Email: customercare@vijetha.in
Scan for store location
88850 44068